శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# నూతన కలెక్టర్‌గా హరినారాయణ్



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్7, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో కెవిఎన్ చక్రధర్‌బాబు ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.హరినారాయణ్ ను నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.2010 సివిల్ టాపర్‌గా ఎం.హరినారాయణ్ తమిళనాడు రాష్ట్రానికి చెందినవారు. 2010 -2011 ఆల్ ఇండియా 27వ ర్యాంక్ సాధించి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు.1985 అక్టోబర్ 26న జన్మించిన నారాయణ్ చెన్నైలోని హిందుస్థాన్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో బా ్యచిలర్ డిగ్రీ పూర్తి చేశారు.

# చంద్రబాబుతో అంటెండెన్స్ వేయించిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు వైద్యం, ఏప్రిల్7, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని వేణుగోపాలస్వామి కళా శాల ప్రాంగణంలో జరుగుతున్న జోన్ 4స మీక్ష సమావేశానికి విచ్చేసిన జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబునాయుడు చేత తెలుగుదేశం టెలిగ్రాం బాట్ నందు అంటెండెన్స్ వేయించిన నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు,నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంఛార్జి అబ్దుల్ అజీజ్ లు ఉన్నారు.

# కమనీయం శ్రీచెన్నకేశవస్వామి కళ్యాణోత్సవం





**వింజమూరు, ఏప్రిల్7ప్రభాతవార్త:** వింజమూరులోని యర్రబల్లిపాళెంలో వెలసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి కళ్యాణోత్స వం కన్నులపండువగా నిర్వహించారు. స్వామివారిని , అమ్మవార్లను స్థానిక శివాలయం సెంటర్‌లోని మండపం వద్దకు భాజాభజంత్రీలు, బాణాసంచా మోతల మధ్య , మంగళవాయిధ్యాలతో కేశవ, చెన్నకేశవ అంటూ కళ్యాణవేదిక వద్దకు చేర్చారు. వధూవరులను ఎదురెదురుగా అధిష్టించారు. వేదపండితులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో కళ్యాణతంతును ఘనంగా నిర్వహించారు. హిందూ వివాహ ఘటనలను కనులకు చూపుతూ జీలకర్ర,బెల్లం వధూవరులకుతలలపై ఉంచి మంగళసూత్రాన్ని భక్తులకు చూపుతూ ఈతంతు నిర్వహించి ముత్యాల తలంబ్రాలు పోశారు. కళ్యాణవేదికలో మాలల మార్పిడి ముత్యాలతో నృత్యం చేస్తూ స్వామివారి మాలను అమ్మవారికి, అమ్మవారి మాలను స్వామివారికి ధరింపచేశారు.ఈ ఘట్టం భక్తులకు కన్నుల పండువగా ఉంది. అనంతరం భక్తులకు అక్షింతలు అందించారు. వివాహ తంతు అనంతరం స్వామివారు, అమ్మవారు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తూ ఆలయానికి చేరుకున్నారు . ఈకార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు గణపం వెంకటరమణారెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, ఇఒ మల్లిఖార్జునరెడ్డిలు పాల్గొన్నారు.

# అశ్వవాహనంపై సంగమేశ్వరుడు



**సంగం ఏఫ్రిల్ 7 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని సంగమేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న బ్రహో ్మత్స వాలలో భాగంగా శ్రీకామాక్షిదేవి సమేత సంగమేశ్వరస్వామి వారు అశ్వవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.భక్తులు గ్రామోత్స వంలో స్వామి వారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించారు.ప్రధానార్చకులు గోపాలకృష్ణమూర్తి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పెరుమాళ్ళ రవీంద్రబాబు, ఆలయ ఇఒ ప్రసాద్ , పాలక మండలి సభ్యులు బ్రహ్మోత్స వాలను పర్యవేక్షించారు.

# కనులపండుగగా శ్రీ ప్రసన్నుడి గరుడ సేవ



**బిట్రగుంట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో చైత్రశుద్ధ పాడ్యమి గరుడ సేవ మహోత్స వం గురువారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో కనులపండుగగా నిర్వహించారు. ఈ గరుడ సేవ మహోత్స వం రాత్రి 7 గంటలకు జరగాల్సి వుండగా సుమారు 3 గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ గరుడ సేవ మహోత్స వానికి ఉభయకర్తలుగా ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి దంపతులు వ్యవహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా బిట్రగుంట ఇన్‌చార్జ్ ఎస్ఐ ఆదిలక్ష్మి భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల సీతారాముల గ్రామోత్సవాలు



**బిట్రగుంట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** బోగోలు మండలంలో బోగోలు, విశ్వనాథరావుపేట మేజర్ పంచాయ తీలలో గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో శ్రీ సీతారాముల గ్రామోత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బోగోలు యాదవపాళెంలో, విశ్వనాథరావుపేట లోకో రామమందిరంలో కళ్యాణో త్స వాల అనంతరం ఈ ఉత్స వాన్ని నిర్వహించారు.

# రాష్ట్రానికి క్యాన్సర్‌గడ్డ లాండివాడు జగన్

-రాష్ట్రంలో గంజాయి, గన్‌కల్చర్ ప్రోత్సహించడం దారుణం
-సమిష్టిగా కష్టపడితే భవిష్యత్ మనదే
-తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు



**నెల్లూరు, ఏప్రిల్7 ప్రభాతవార్త-విద్య:** ఇతర రాష్ట్రాలు అభివృద్ధిలో పరుగులు పెడుతుంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మన రాష్ట్రం అప్పుల్లో చరిత్రను తిరగరాసిందని, రాష్ట్రానికి కాన్స ర్‌గడ్డలాంటి వాడు జగన్ అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక బైపాస్‌రోడ్డులోని ఎస్వీజిఎస్ కళాశాల ప్రాంగణంలో జోన్-4 పరిధిలోని ఒంగోలు, నెల్లూరు,చిత్తూరు,తిరుపతి,రాజంపేట పార ్లమెంట్ నియోజకవర్గాల్లోని 35 అసెంబ్లీ స్థానల్లో పనిచేస్తున్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, నియోగజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల అధ్యక్షులులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.మరో ఏడాదిలో రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తాము తప్పక విజయం సాధించి అదికారంలోని రానున్నామని ప్రజలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు.జిల్లాలో గతంతో పోల్చితే పార్టీ పరిస్థితి కొంత మేర ఆశాజనకంగా ఉన్నా ఆశించిన స్థాయిలో బలోపేతం కాలేదన్నారు. రానున్న జిల్లాలోని నాయకులందరూ సమిష్టికి కృసిచేసి పార్టీబలోపేతానికి పాటుపడాలని సూచించారు.రాష్ట్రానికి కాన్సర్ గడ్డలాంటి వాడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మన శరీరంలో కాన్స ర్వ్యాది వస్తే దేహం మనదైనా ఆపరేషన్ చేయక తప ్పదని, అలాగే బాగుపడాలంటే జగన్‌ను ఇంటికి పంపక తప్పదన్నారు.ప్రజా ధనంతో గౌరవవేతనాలు ఇస్తూ వాలంటీరు వ్యవస్థను పార్టీకోసం పనిచేయించుకుంటే చూస్తూ ఊరుకోబోమన్నారు.రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, కూలీలు, రైతులు, పేదలు, మద్యతరగతి, దిగువ మద్యతరగతి, వర్తకులు, వ్యాపారులు ఇలా అన్నీ వర్గాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బటన్ నొక్కుతు పేదలకు ఇచ్చేది రూ.100, కానీ వారివద్దనుండి రూ.10000 లాకుంటున్నారని ఏద్దేవా చేశారు. దేశ చరిత్రలో ఏన్నడూ లేని విధంగా రాష్ట్రముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే 10లక్షల 50వేల కోట్ల అప్పును తీసుకురావటం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తిపై రూ.2లక్షల అపు ్ప ఉన్నట్లేనని స్పష్టంచేశారు. పండించిన పంటకు గిట్టుబాటు దరలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రానిది మూడవ స్థానమని, కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండవస్థానంలో ఉందన్నారు. బాదుడే బాదుడు పేరుతో ప్రజలకు నరకం చూపిస్తున్నారని, వైకాపా అధికారంలోని వచ్చిన నాలుగేళ్లలో 7సార్లు కరెంటు చార్ ్జలు, 3సార్లు ఆర్టీసీ చార్జీలు, పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలు దేశంలోనే అధికస్థాయిలోఉన్నాయన్నారు. సంక్షేమాలను రాష్ట్రంలో మెట్టమెదటిగా ప్రవేశపెట్టిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. తమ నాయకులు అన్న నందమూరి తారకరామారావు ఆధ్వర్యంలో 2రూపాలయ కిలోబియ్యం వంటివి ప్రవేశపెట్ట ామన్నారు. రానున్న రోజుల్లో ఎన్‌టిఆర్ జయంతి ఉత్స వాలను సుమారు 100కుపైగా ప్రాంతాల్లో నిర్వహించి నిశాళులు అర్పించనున్నామన్నారు.రాజశేఖర్‌రెడ్డి కుమారుడిగా ఎన్నికల్లో గెలిచిన జగన్ ఆరోగ్యశ్రీని అటకెకి ్కంచారన్నారు. కళ్యాణమస్తు, చంద్రన్నబీమా, పేదలకు నాణ్యమైన బోనసాన్ని అందిచే అన్నా క్యాంటీన్లు, పేదల పెన్షన్ వంటి వాటిని నిలుపుదల చేశారన్నారు. మాట ఇవ్వటం మడమ తిప్పటం జగన్ కు పరిపాటి అని, అధికారంలోని వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా సిపిఎస్ రద్దుచేయ్యాలని, సంపూర్ణమద్యపానం చేస్తామని హామీ ఇచ్చి కల్తీ మద్యాన్ని వందలరెట్లు అధిక ధరలతో విక్రయాలు చేస్తూ ప్రజా జీవితాలతో చెలగాటం అడుతున్నారని ఆరోపించారు.మా నమ్మకం జగన్ కాదని రాష్ట్రానికి పట్టిన దరిద్రం జగన్ అని తెలిపారు. వైనాట్ కుప్పం, వైనాట్ 175 అంటూ ప్రగలా ్భలు పలికిన జగన్‌కు గ్రాడ్యుయేట్ ఎన్నికలు తగిన బుద్దిచెప్పాయన్నారు. వైకాపా పనతం ఎమ్మెల్సీ ఎన్నికలతోనే ప్రారంభమైందన్నారు. ప్రజలు, విద్యావంతులు తమతోనే ఉన్నారు అనేందుకు పులివెందుల ,తూర్పురాలసీమ, వంటి ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకోవటమే ఇందుకు ప్రత్యేక్ష నిదర్శనమని పేర్కొన్నారు.రా ష్ట్రంలో గన్‌కల్చర్, మారక ద్రవ్యాల కల్చర్ పెరుగుతుందని దీనిని నివారించాల్సి న ప్రభుత్వం వాటిని పెంచి పోషిస్తుందన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో జగన్ నేలమీద ఉనట్లు మాట్లాడుతున్నారని, 175 స్థానాల్లో వైకాను చిత్తుగా ఓడించేందుకు అందరూ కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు.వైనాట్ కుప్పం పరిస్థితి రాష్ట్ర ంలో పోయిందని, వైనాట్ పులివెందుల వచ్చిందని ఎద్దెవాచేవారు. తమహయాంలో ప్రారంబించిని అనేక ప్రాజెక్టులకు రిబ్బన్స్ కట్‌చేసి వారిఫోటోలు వేసుకునే దుస్తితిలో వైకాపా ఉండటం హాస్యాస్పదమన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని, రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పోరాడాలన్నారు. గత ఎన్నికల్లో తమకు అండగా నిలిచిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రెండు నెలలకు ఓ మారు ఇలా సదస్సులు, సమావేశాలు నిర్వహించి నాయకులకు, కార్యకర్తలు మరింత దగ్గరగా ఉంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరిగే ఎన్నికలు అభివృద్ధి ఎంతో కీలకమని అందరూ కష్టపడి పనిచేయ్యాలన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దుమ్ముధైర్యం ఉంటే సెల్ఫీచాలెంగ్ కి రావాలని కోరారు. నగరంలో ఆయన హయాంలో నిర్మించిన రెండులక్షలకుపైగా పేదల నివాసాల నడుమ ఆయన తీసుకున్నట్లుగానే ముఖ్యమంత్రి కూడా నిర్మించిన ఇండ్లముందు సెల్ ్ఫతీసుకుని పంపిచాలన్నారు. తాము పూర్తిచేసిన హౌస్ ఫర్ ఆల్ ఇళ్లను ఇంతరవకు పంపిణీ చేయక పోవటంతో అవి నివాసయోగాన్యనికి పరికిరాకుండా అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే ఈ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీచేయ్యాని డిమాం డ్‌చేశారు. ముఖ్యమంత్రి అసమర్ధ పాలన అందరికి తెలిసేలా ఇదేం ఖర ్మ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మలివిడగా ప్రారింబిస్తామన్నారు. ప్రభత్వ వైఫల్యాలలను గడపగడపకు వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులనుచేస్తామన్నారు.అనంతరం జోన్-4లోని గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయి, నాయకులుతో సమీక్షలు నిర్వహించి రానున్న రోజుల్లో అవలంబించాల్సి న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజెరపు అచ్చెన్నాయుడు, నాయకులు బీదా రవిచంద్ర, జిల్లా అద్యక్షులు అబ్దుల్‌అజీజ్, నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, పాశం సునీల్, వేమిరెడ్డి పఠాబిరామిరెడ్డి, ఆనం వెంకట రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ప్రారంభం



**వెంకటాచలం ఏప్రిల్ 7 ప్రభాతవార్త** మండల పరిదిలో వెంకటాచలంలోని వడ్డిపాళెంలో గ్రామంలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం ప్రారంబించారు.ఈసందర్భంగా గ్రామంలో మహిళలు నాయకులు మంత్రి కాకాణి ఘనంగా స్వాగతం పలికారు.ప్రతి ఇంటికి మంత్రి నేరుగా మంత్రి వెళ్లీ ప్రజలతో మాట్లడి గత ప్రభుత్వానికి, ఇప్పడు ప్రభుత్వానికి, తేడాను వివరించి గృహనికి లబ్ధిదారుని మెంబల్‌కి స్టీక్కర్‌ను అతికించారు. మంత్రి కాకాణి మాట్లడుతూ భారత దేశ చరిత్రలో ఏపార్టీకి లేనివిదంగా మండల స్థాయి నుంచి కన్వీనర్లు నియమించి, సచివాలయ స్థాయి,7లక్షల మంది గృహ సారదులను నియమించి కోటి,60 లక్షల ఈకార్యక్రమ ఏర్పాటు చేశామన్నారు.నేరుగా ప్రజలు వద్దకు వెళ్లీ ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పదకాలు గురించి తెలుచుకోని,క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబాని పలకరించాలనే ఉద్దేశములో మా న్మకం నువ్వే జగన్ కార్యక్రమ ఏర్పాటు చేశామన్నారు.గత ప్రభుత్వాని ప్రస్తుత ప్రభుత్వానికి తేడాను వివరించడం జరుగుతుందన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయంలో గృహ సారదలు,సచివాలయ కన్వీనర్లు,మండల స్థాయి,జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి అందరి భాగస్వామ్యంతో కలిసి ప్రభుత్వ చేపట్టుతున్న కార్యక్రములను ప్రజలు ఇంటి వద్దకే వెళ్లీ వివరించడం జరుగుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతే ఇవ్వటానికి సిద్దంగా ఉంటే రసీదు ఇచ్చి మెంబల్‌కి స్టీక్కర్,గృహనికి అంతికించడం జరుగుతుందన్నారు.ఏ ఇంటికి వెళ్లీ మా యింటికి జగన్‌మోహన్‌రెడ్డి స్టీక్కర్ గృహనికి మా నమ్మకం నువ్వే జగన్ అనే పత్రాని అంటించుకుంటున్నారు.ఈ ప్రభుత్వ పట్ల అందిస్తున్న సంక్షేమ పధకాలు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని కురిచర్లపాడులో గడప గడప మన ప్రభుత్వ కార్యక్రములో మంత్రి పాల్గోన్ని ప్రతి యింటికి వెళ్లీ ప్రభుత్వ సంక్షేమా కార్యక్రములు గురించి వివరించి అందుతున్నాయని అరాతీసి సాంకేతిక కారణంగా ఉన్న సమస్యలను వెంటనే అమలు చేయాలని అదికారులకు సూాయించారు.ఈకార్యక్రములో ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, మోహన్‌నాయడు, భాస్కర్‌నాయడు,జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య కనుపూరు సర్పంచ్ నాటకం శ్రీనివాసులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న చక్రధర్‌బాబు



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్7,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా 2020జూలైలో బాధ్యతలు స్వీకరించి దాదాపు మూడు సంవత్స రాలు విధులు నిర్వహించి జిల్లాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించే సమయానికి కోవిడ్19 విజృంభన చేస్తుంది. కోవిడ్ నియంత్రించడంతోపాటు కోవిడ్ వ్యాక్సినేషన్‌లో కూడా సమర్ధవంతంగా అందరికీ అందుబాటులో ఉంటూ జిల్లాకు జాతీయస్థాయి ప్రశంసలు అందుకున్నారు. గడిచిన మూడు సంవత్స రాలలో నెల్లూరు జిల్లాను ముందంజగా నిలిపి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అవార్డు లను తీసుకొచ్చిన ఘనత కెవిఎన్ చక్రధర్ బాబుకే దక్కుతుంది. ఆయన విధినిర్వహణలో వివాద రహితుడిగా అటు అధికారులు, ప్రజల మెప్పుపొందారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ బంగ్లాలోని అతని నివాసంవద్ద నుండి ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి బయలుదేరారు. కెవిఎన్ చక్రధర్‌బాబుకి పలు రాజకీయ,వ్యాపాయ,జిల్లా యంత్రాంగం వీడ్కోలు పలికింది.

# నేత్ర పర్వంగా రథోత్సవం



**వింజమూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** వింజమూరులోని యర్రబల్లిపాళెంలో వెలసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం రథోత్స వాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. స్వామివారిని, అమ్మవార్లను ఉభయకర్తలు సమర్పించిన పూజాసామాగ్రి, పూలతో అలంకరించి పూజా కార్యక్రమాలు జరిపించి రథంపై అధిష్టించారు. రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు గుమ్మడికాయలు దిష్టితీసికొట్టారు .రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. రథం యర్రబల్లిపాళెం నుండి సీతారాంతోట, కొత్తూరు, నడిమూరు, శివాలయం సెంటర్, పాతూరు మీదుగా తిరిగి ఆలయానికి చేరుకున్నారు. స్వామివారి రథాన్ని లాగేందుకు యువత పోటీలు పడి ముందుకు వచ్చారు. ఎర్రటి ఎండను లెక్కచేయకుండా జై చెన్నకేశవ, జైజై చెన్నకేశవ అంటూ రథాన్ని ముందుకు లాగారు. దారి పొడవునా భక్తులు అశేష సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు . అసలే ఎండ ఎక్కువ కావడంతో భక్తుల దాహార్తిని తీర్చేందుకు పలు స్వచ్ఛంద సంస ్థలు రస్న, మజ్జిగ, పెరుగు అన్నం , మంచినీళ్ళు, పులిహోర తదితరాలను భక్తులకు అందుబాటులో ఉంచారు. స్వామి వారి రథోత్స వం సందర్భంగా ట్రాక్టర్లతో నీటిని రహదారి వెంబడి చల్లించారు. ప్రతి కూడలిలో భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు , గుమ్మడికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి చల్లని చూపులతో దర్శనమిస్తూ తరలి వెళ్ళారు. ఈకార్యక్రమాలను ఇఒ మల్లిఖార్జున రెడ్డి, ధర్మకర్తలు వెంకటరమణారెడ్డి, సుదర్శన్‌రెడ్డిలు పర్యవేక్షించారు. రథోత్స వం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డియస్పీ వెంకటరమణ, కలిగిరి, ఉదయగిరి సిఐలు సాంబశివరావ్, గిరిబాబు , దుత్తలూరు ఎస్ఐ బాజిరెడ్డి, కలిగిరి ఎస్ఐ సూర్యప్రకాష్‌రెడ్డి, వింజమూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్, కొండాపురం ఎస్ఐ ఖాజావలి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డిఆర్ఎం ను కలిసిన సుబ్బరాయుడు సత్రం గ్రామస్తులు



ఉలవపాడు,ఏప్రిల్7,ప్రభాతవార్త: సుబ్బరాయుడు సత్రం వద్ద నిర్మిస్తున్న రైల్వే అండర్ పర్సన్ నిలుపుదల చేయాలని నిరసన కార్యక్రమం చేపడుతున్న గ్రామస్తులు శుక్రవారం బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షులు ఉన్నం నళినీదేవితో పాటు కలిసి విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ శివ్ర మోహన్‌ను కలిసి అండర్ పర్సన్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూఅర్జీ సమర్పించారు.ఈ సందర్భంగా నిర్మాణం జరిగితే లోతట్టు ప్రాంతమైన సుబ్బరాయుడుసత్రం గ్రామానికి జరుగుతున్న నష్టాన్ని ఆయనకు కూలంకషంగా వివరించారు.ఇన్వెష్టిగేషన్ చేయించి సాధ్యాసాధ్యాలను పరిశీలించితగు న్యాయం చేస్తానని ఆయన గ్రామస్తులుకు హామీ ఇచ్చారు.ఈ కార్యమ్రంలో గ్రామస్తులతో పాటు స్థానిక బిజెపినాయకులు పాల్గొన్నారు.

## చర్చిలలో ఘనంగా జరిగిన గుడ్‌ఫ్రైడే వేడుకలు



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**:గుడ్‌ఫ్రైడేని పురస్కరించుకొని కావలి పట్టణంలోని చర్చిలలో శుక్రవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ చర్చిలలో గుడ్‌ఫ్రైడేపై అవగాహన కల్పించారు. ఏసు ప్రభువు గొప్పతనాన్ని, సేవల్ని గుర్తు చేస్తూ కొనియాడారు. పిఆర్ఆర్యం బాప్టిస్టు చర్చిలో శుభ శుక్రవారం ప్రత్యేక వేడుకలు జరిగాయి. పాస్టర్లు రజని జాన్‌ఫన్, పల్లవీ, సిస్టర్ హెప్సిబాలు క్రైస్తవ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పి.సుప్రియ, కె.అనిల్‌కుమార్, పి.ఉషారాణి, కె.వెంకట్రావు, ఐజెసి లావణ్య, టి.మనోహ, బి.చంద్రశేఖర్‌లు పాల్గొని ఏసుక్రీస్తు పలికిన ఏడు మాటలపై సందేశం ఇచ్చారు. కె.వెంకట్రావు కుటుంబం అందరికి జూస్‌ను పంపిణీ చేశారు. క్రైస్తవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరికి ఆరోగ్యంలో మహిళలను భాగస్వాములు చేయాలి



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**: ప్రపంచ ఆరోగ్య సంస్థ 75వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఏడాది అందరికి ఆరోగ్యం అన్న నినాదం చేపట్టిందని డాక్టర్లు రమ్య, లక్ష్మి, వెంకటేష్‌లు తెలిపారు. అందరికి ఆరోగ్యం నినాదంలో మహిళలను భాగస్వాములను చేయాలని వారు పిలుపునిచ్చారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ, పిఎసిఎస్‌ల ఆధ్వర్యంలో కావలి వెంగళరావునగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య అవగాహన, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడారు. ప్రతి ఒక్కరు శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా బాగుంటే ఆరోగ్యంగా వుంటారన్నారు. మంచి ఆరోగ్యాన్ని కలిగి శాంతియుతమైన, సంపన్నమైన, స్థిరమైన వాతావరణంలో సంతోషకరమైన జీవితాలను గడపగల సమాజాన్ని నిర్మించడమే అందరికి ఆరోగ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ నిర్వాహకులు ఐరన్ ఫోలిక్ సిరప్‌లు, కాల్షియం మాత్రలు, మల్టీ విటమిన్ సిరప్‌లు పంపిణీ చేశారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, మలేరియా ఎస్‌యువో రవి, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే

**మనుబోలు, ఏప్రేల్ 7, ప్రభాతవార్తః** చర్చీలలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే ఆరాధనలు క్రైస్తవులు దేవునికి మహిమకరంగ జరుపుకున్నారు.2023సంవత్స రాలక్రితం ఇదేరోజు ఇజ్రాయిల్‌దేశంలో ఏసుప్రభువుని ఆనాటి శాస్త్రులు,హేరోదు,పిలాతు ఏసుప్రభువును సిలువమరణానికి అప్పగిస్తారు.ఏసుప్రభువు శిష్యులలో ఒకడైన ఇస్కరయోతుయోధ ముప్పై వెండినాణాలను తీసుకొని ఏసుప్రభువును గెస్సిమని తోటలో క్రీస్తును పట్టిస్తాడు.ఏసుప్రభువుకు తెల్లని వస్త్రాలు ధరించి ముళ్ళకిరీటం పెట్టి ఆయనపైన శిలువను మోయిస్తూ 39కొరడా దెబ్బలు కొడుతు వల్కతకొండపైన శిలువవేస్తారు.ఆసమయంలో ఏసుప్రభువు శిలువపై పలికిన ఏడుమాటలుచెప్పి మరణిస్తాడు.ఈమాటలుచెప్పిన ఏసుప్రభువు లోకపాపానికి త్యాగానికి గుర్తుగ ఆనాటినుంచి ఇప్పటివరకు గుడ్‌ఫ్రైడే జరుపుకుంటున్నారు.మండలకేంద్రమైన మనుబోలులో ఫాస్టర్ ఎం పీటర్‌పాల్ కోదండరామపురంలో దేవని ప్రార్ధనామందిరంలో ఫాస్టర్ ఫ్రాంక్లిన్,కుడితిపల్లిలో తిమోతి,పిడూరులో పాల్,మనోహర్ మధు ఫాస్టర్‌లు గుడ్‌ఫ్రైడే ఆరాధనలు జరిపారు.నెల్లూరు బుజ,బుజ నెల్లూరులో సౌతాంధ్ర లూతరన్‌చర్చి సెంట్రల్ ఫారీస్ చర్చిలో గుడ్‌ఫ్రైడే ఆరాధనలను రెడరెండ్ ఫాష్టర్ కె స్టాన్‌లి గుడ్‌ఫ్రైడే భోదనలు చేశారు.శుక్రవారం ఉదయం11నుంచి మద్యాహ్నం 3గంటలవరకు ఏసుప్రభువు సిలువపై పలికిన ఏడు మాటలను భోదించారు.శుక్రవారంతో లెంట్‌డేస్ ముగిశాయి.

## రెచ్చి పోతున్న మట్టిమాఫియా



**సీతారామపురం ఏప్రిల్ 7 ప్రభాతవార్త**: మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామ చెరువులో అక్రమ గ్రావిల్ తరలింపు చేస్తున్నారు.మండలంలో మట్టిమాఫీయా రెచ్చిపోతున్నారు.ఎటువంటి అనుమతులు లేకుండానాళా చట్టానికి తిలోదకాలు ఇచ్చి అక్రమ మట్టి రవాణాతో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు.అక్రమమట్టి తవ్వకాల తరలింపు జెసిబి నిర్వాహకులే కీలకపాత్ర పోషిస్తున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.ఎవ్వరికైనా మట్టి కావాల్సి వస్తే జెసిబి నిర్వాహకులను సంప్రదిస్తే సరిపోతుందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ సెలవు దినాలు అదనుగా చేసుకొని కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ భూములు,ఇరిగేషన్ చెరువులలో జెసిబితో గ్రావిల్ తవ్వకుంటు పబ్బం గడుపుతున్నారు.అందులో బాగంగా పబ్బులేటిపల్లి చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు జరిపి ఒక జెసిబి 5 ట్రాక్టర్ల ద్వారా రవాణా జరుగుతున్నాయి. ఇరిగేషన్,రెవిన్యూ అధికారులకు చెయ్యి తడపడంతో వారు మౌనంగా ఉన్నట్లు ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.జిల్లా అధికారులు స్పందించి ఈ అక్రమరవాణానకు అడ్డుకట్ట వేయాలిఅని ప్రజలు కోరుతున్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు



**రాపూరు,ఏప్రిల్07ప్రభాతవార్త**: ఏసుక్రీస్తు శిలువైన పర్వదినమైన గుడ్‌ఫ్రైడేను శుక్రవారం రాపూరు మండలంలోని వివిద చర్చిలలో క్రిష్టియన్‌సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో బాగంగా రాపూరులోని సెయింట్ లూధరన్ చర్చిలో పాధర్‌లుక్రీస్తు శిలువపై మాట్లాడిన ఏడు మాటలు సంఘస్తులు బోధించారు. ఫ్రైడే క్రీస్తు శిలువ వేయడం ద్వారా కల్వరి మరణంయొక్క జ్ఞాపకాలను తీసుకోని క్రైస్తవ మత వాసులకు ప్రాథమికంగా ఒక సెలవు దినం,సెలవు దినంలో మూడు రోజులుభాగంగా అధివారం ఈస్టర్ ముందు వచ్చే శుక్రవారం రోజున ఆచరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ విజయబాస్కర రావు, నరసయ్య,కె.జయరావు, కెఆర్‌కె కళ్యాణి, టి.సతీష్, అరుణ, సురేష్,కె.సందీప్ సంఘ నాయకులు,సంఘ పెద్దలు క్రీస్తు మరణం,శిలువ చాటుపై ఏడు మాటలు వివరించారు.

## జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభం



**వలేటివారిపాలెం ఏప్రిల్ 7 , ప్రభాతవార్త**: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలను,స్దానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి సుపరిపాలనను గుర్తి ంచాలని స్దానిక ఉపసర్పంచ్ గురిజాల కిష్టయ్య,వైసీపీ ప్రతినిధి పరిటాల వీరాస్వామి ప్రజలకు విజ్ఞప్తిచేశారు.ఈ మేరకు రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలని కోరారు. శుకృవారం వైఎస్సార్ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు వలేటివారిపాలెంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉపసర్పంచ్ గురిజాల కిష్టయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్దానిక వైసీపీనేతలు వీరాస్వామి,కట్టా హనుమంతరావు,గుత్తా గోపి, గుత్తా ఆంజనేయులు, బీసీ నేత కుంబాల క్రాంతికుమార్,పొట్టేళ్ల అంజయ్య, సింహాద్రి తదితరులు సచివాలయ కన్వీనర్లు,గృహసారధులుతో కలిసి బీసీ కాలనీలో పర్యటించారు.ఇంటింటికి తిరిగి గతనాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమపథకాలను వివరించారు.కందుకూరు నియోజకవర్గంలో స్దానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి నాయకత్వం వలన ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాన్ని వివరించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే మన ఉజ్వల భవిష్యత్‌కు సమర్దతగల నేత అని ప్రజలకు వివరించారు.జగనన్న మొబైల్ స్టిక ర్స్ ,డోర్ స్టిక్కర్స్‌ను ప్రజలకు అందచేశారు.8296082960 నంబరుకు మిస్‌డ్ కాల్ ఇస్తూ ప్రజా మద్దతును కూడా కట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ కార్యకర్తలు నేతలు అభిమానులు పాల్గొన్నారు.

## "చుండిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం"



**వలేటివారిపాలెం ఏప్రిల్ 7 , ప్రభాతవార్త**: వైఎస్సార్ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు మండలంలోని చుండి, అయ్యవారిపల్లె,కొండసముద్రం గ్రామాల్లో "జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని" ఆయా గ్రామ సర్పంచ్‌లు ఇరపని సతీష్, దేగా బుజ్జి, మన్నం వెంగమ్మల ఆధ్వర్యంలో శుకృవారం అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు,స్దానిక వైసీపీనేతలు ఇంటింటికి పర్య టించారు. ఈ సందర భ్ంగా చుండిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సతీష్, వైసీపీ నేత ఇరపని అంజ య్యలు మాట్లాడుతూ జగనన్నే మన భవిష్యత్ అని వివరించారు. స్దానిక ఎమ్మెల్యే నేతృత్వంలో జగనన్న ప్రభుత్వాన్ని బలపరచాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు. గత నాలుగేళ్లలో ప్రతి ఇంటికి లక్షలాది రూపాయలు ప్రతిఫలాల్ని వివిద పథకాల రూపంలో అందచేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమాభివృద్దిపలాలను చూసే రానున్న ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కామినేని నరసింహం,వాలంటీర్ చొప్పర బ్రహ్మయ్య, తదితరులుపాల్గొన్నారు.

## టీడీపీపనితీరుకి 75మార్కులు

**వలేటివారిపాలెం ఏప్రిల్ 7 , ప్రభాతవార్త**: రాష్ట్రకమిటీ పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గ టీడీపీ అమలుచేసిన పథకాలగానూ కందుకూరు నియోజవర్గ పనితీరును లెక్కకట్టినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం తెలిపారు. అధినేత చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పలువురు పరిశీలకులు నూటికి డెబ్బది ఐదు మార్కులు వేసినట్లు ఆయన తెలిపారు. జోన్-4 పరిధిలో కందుకూరు 5వస్దానంలో నిలిచినట్లు ఆయన చెప్పారు. ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం, ఓటర్ వెరిఫికేషన్, సభ్యత్వనమోదు, తదితర అంశాల ఆధారంగా ఈ విశ్లేషణ చేసినట్లు తెలిపారు.ఈమేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావును అధినేత ప్రశంసినట్లు ఆయన వెల్లడించారు.ఇందుకు సహకరించిన కార్యకర్తలుకు, నాయకలకు అభిమానులకు మాదాల కృతజ్ఞతలు తెలిపారు.

## అందరికి ఆరోగ్యం ఉమ్మడి సామాజిక బాధ్యత




**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**: అందరికి ఆరోగ్యం ఉమ్మడి సామాజిక బాధ్యత అని కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్ర కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. ఆరోగ్యం అంటే రోగం లేకపోవడమే కాదన్నారు. శారీరకంగా, మానసికంగా, సామాజికంగా పూర్తి స్థాయిలో హాయిగా వుండడమే ఆరోగ్యమన్నారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో రెడ్‌క్రాస్, ఐయంఎ, జనవిజ్ఞాన వేదికల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో ఐయంఎ బాధ్యులు, వివిధ సంఘాల గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ఐదు ఆరోగ్య అంశాలపై యువ ప్రతినిధులు అవగాహన కల్పించారు. అంటువ్యాధులపై బి.జాహ్నవి, అనువంశిక వ్యాధులపై కె.మధుసూర్య, బాలింతలు, శిశు వ్యాధులపై టి.స్వాతి, పర్యావరణ ప్రతికూల వ్యాధులపై చెన్ను భువిజ, అంతర్జాతీయ ఆరోగ్య బీమాపై పి.మధుతరుణ్‌లు తమ పరిశోధన పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐయంఎ అధ్యక్షులు డాక్టర్ బి.సతీష్, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, డాక్టర్లు వి.వి.సుబ్బారావు, శ్రీధర్, నళిని పద్మ, చెన్ను ప్రసాద్, ఉషారాణి, ఆనంద్, రేవంత్, రమ్య,భారతి, టీంసేవియర్స్ సభ్యులు ప్రణీత్, రమణ సుందర్, హర్ష, ధీరజ్, కీర్తి, సౌందర్య దీపిక, నవ్య, మాన్య, శ్రావణి, జెవివి సభ్యులు చాకలకొండ శారద, ఖాదర్‌బాషా, జానకిరాం, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## మండలంలో ప్రారంభమైన జగనన్నే మా భవిష్యత్

**రాపూరు,ఏప్రిల్07ప్రభాతవార్త**: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం రాపూరుమండలంలోని పలు గ్రామాలలో తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరినియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆదేశాల మేరకు రాపూరు మండల నాయకులు పాపకన్ను మధుసూధన్ రెడ్డి,పాపకన్ను దయాకర్ రెడ్డి,జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు,గృహసారదులుసచివాలయం పరిధిలోని ప్రతి ఇంటికి వెల్లి ఆ ఇంటిలోని లబ్ధీదారులకు జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తూ ,గత ప్రభుత్వం చేసిన తప్పులు ప్రజలకు వివరిస్తూ మంచి అభివృద్ధి,సంక్షేమాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికలలోను అండగా నిలవాలని కోరారు.

అనంతరం ప్రజల అనుమతితో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు ఇంటికి అతికించి,వారి సెల్‌ఫోన్ నుండి 8296082960కి ఫోన్ చేసి జగనన్న అందిస్తున్న సమాచారాన్ని వారికి వివరించారు. రాపూరు సచివాలయం 1, సిద్దవరం, సచివాలయాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున వైసిపి నాయకులు,గృహసారధులు,వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

## చంద్రబాబు పర్యటన దృశ్యమాలిక





















## మానమ్మకం నువ్వే జగన్‌కి ప్రజల ఆదరణ



**బుచ్చి ఏప్రిల్ 7ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని 7 వవార్డులో కౌన్సిలర్ షేక్ షకిలాబేగం,డాక్టర్ షేక్ అల్లాబక్ష ఆద్వర్యంలో మానమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతుకోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నేతృత్వంలో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.7 వవార్డులో ఎక్కడికి వెళ్లిన ప్రజలు ఆదరిస్తున్నారని వారు తెలిపారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కాంక్షిస్తున్నారని ఆమె తెలిపారు.ఈ సందర్బంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఇంటికి స్టికర్ వేసి,వారి సెల్‌పోన్‌కి కూడా స్టికర్ అంటించి ముమ్మరంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో గృహసారదులు ఫ్రాంజ్ భాయి,జావిద్, రబ్బానీ,షాకింగ్ వాలింటర్ నీరజ పాల్గోన్నారు.

## సంగం బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభించిన ఎస్ఐ



**సంగం ఏ ప్రిల్ 7 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో శుక్రవారం కారు స్టాండ్ యూనియన్ ఆద్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్నిఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని ఎస్ఐ నాగార్జునరెడ్డి ప్రారంబించారు.ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతు ఒక పక్క వేసవి,మరో పక్క సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాల సమయంలో ఈ చలివేంద్ర ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన కారు స్టాండ్ యూనియన్‌నాయకుల్ని అభినందించారు.ఈకార్యక్రమంలో కారు స్టాండ్ యూనియన్ నాయకులు పాల్గోన్నారు.

## ఆదర్శపాలనకు జగన్ దేశానికే రోల్‌మోడల్



**అనంతసాగరం, ఏప్రిల్7ప్రభాతవార్త:** ఆదర్శ పాలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దేశానికి రోల్‌మోడల్‌అని మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ పేర్కొన్నారు. అనంతసాగరం మండలంలోని సోమశిల,ఉప్పలపాడు, బొమ్మవారం, చిలకలమర్రి,కామిరెడ్డిపాడు, రేవూరు గ్రామాల్లో మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లతో కలసి ఇంటింటికి వెళ్ళి టిడిపి ప్రభుత ఆ్వనికి, వైఎస్ఆర్ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాలను ఆకుటుంబ సభ్యులకు వివరించి కరపత్రాలను చదివి వినిపించి అందజేశారు. అనంతరం కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి మాట్లాడుతూ కరోనాతో ప్రపంచం అంతా ఆర్థికసంక్షోభంతో తల్లడిల్లినా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆప లేదన్నారు. పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లో నగదు జమచేయడం, విద్య, వైద్య, వ్యవసాయ , పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్క రణ లను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నా రన్నారు. సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వా రా ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను తీసుకెళ్ళారన్నారు. తాము పెట్టుకున్న నమ్మకం కంటే రెండింతలు అధికంగా న్యాయం చేస్తూ పరిపాలిస్తుండడంతో ప్రజలు 'మానమ్మకం నువ్వే జగన్' అంటూ నినదిస్తు న్నా రన్నారు. ప్రజల్లో వచ్చిన ఈ నినాదాన్నే 'జగనన్నే మా భవిష్యత్తు' అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సోమశిల గ్రామ సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య, ఉపసర్పంచ్ షేక్ మహబూబ్‌బాషా, గ్రామ సచివాలయం కన్వీనర్లు బత్రెడ్డిపోలిరెడ్డి, ముక్కు మస్తాన్‌గౌడ్, వైసిపి నాయకులు జి.ఈశ్వరయ్య, వెంకటరమణ, కృష్ణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు .

## 33వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్



**కావలి రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** జగనన్న మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం కావలి 33వ వార్డులోని ఎవిఎస్ కళ్యాణమండపంలో శుక్రవారం వార్డు మాజీ కౌన్సిలర్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు జరిగింది. ఈ సందర్బంగా అమరా వేదగిరి గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మన సర్వేను మనమే చేసుకోవాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అందిస్తున్న సేవలకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు. 33వ వార్డులో కూడా ప్రజల నుండి విశేష స్పందన వుందన్నారు. 8296082960కి మిస్డ్‌కాల్‌ను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనకు వెళ్లిన ఉదయగిరి నేతలు

**ఉదయగిరి ఏప్రిల్ 7ప్రబాతవార్త** జిల్లాలో జరిగిన తెలుగుదేశం పార్టీ నాలుగోవ జోన్ సమీక్షా సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఉదయగిరి మండలం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు.ఈకార్యక్రమానికి ఉదయగిరి న్యాయ విభాగంమండలాద్యక్షులు రామారావు మాట్లాడుతు మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు సూచనల మేరకుచంద్రబాబునాయుడు కార్యక్రమానికి హాజరైయ్యామని తెలిపారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులకు,కార్యకర్తలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారని తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభం

**ఆత్మకూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆత్మకూరు నియోకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్ ఆత్మకూరులో ప్రారంభించారు.ఈ సందర్బంగా 8వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య, 8వ వార్డు కౌన్సిలర్ పుచ్చలపల్లి రాధిక, సచివాలయ కన్వీనర్ బత్తిననారాయణ, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమపథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**సైదాపురం ఏప్రిల్ 7 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున సంక్షేమపథకాలపై ప్రతి ఇంటికివెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్ సూచించారు. మండలకేంద్రమైన సైదాపురం లోనిపంచాయితీ కారా ్యలయంలో సచివాలయ గృహసారదులకు జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమం సామాగ్రిని శుక్రవారం అందించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ,ఉపసర్పంచ్ బులిగర్ల శివకుమార్, గృహసారదులు పాల్గోన్నారు. అదే విధంగా మండల పరిధిలోని చాగణం పంచాయితీ పరిధిలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైసిపి నాయకులు కమల పూడి సుబ్బారెడ్డి బద్వేల్ రాజారెడ్డి, సచివాలయ కన్వీనర్లు చంద్రశేఖర్‌రెడ్డి,గంగయ్యయాదవ్‌లు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్బంగా ఇంటింటికి వెళ్లి వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమపథకాలపై ప్రజలకు వివరించారు

## బిల్లులు కాక హౌసింగ్ కాంట్రాక్టర్లు లబోదిబో



**బుచ్చి ఏప్రిల్ 7 ప్రభాతవార్త** ప్రభుత్వం జగనన్న లేవుట్‌లలో ఇండ్లు కట్టుకోలేని పేద వారికి ఇండ్లు కట్టించేందు కొంతమంది కాంట్రాక్టర్లను ఏర్పాటు చేసింది. ఇండ్ల నిర్మాణం వేగవంతంగానే జరిగుతున్నాయి.కాని కాంట్రాక్టర్లకు బిల్లులు కాకపోవడంతోవారు దిక్కు తోచని స్దితిలో ముందుకు వెళ్లలేకపోతున్నారు.బిల్లులు వస్తే మరెన్ని ఇండ్ల నిర్మాణాలు చేస్తామని వారుచెబుతున్నారు.నిత్యం కార్యాలయాల చట్టు తిరుగుతు బిల్లులు ఇప్పంచమని హౌసింగ్ అధికారులను కోరుతున్నారు. పెట్టిన పెట్టుబడులకు వడ్డి కూడా వచ్చే అవకాశం కనబడడం లేదని వారు వాపోతున్నారు.జిల్లా అదికారులు స్పందించి హౌసింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం కేటాయించిన కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

## రిపోర్టర్‌పై దాడి ,కేసు నమోదు

**వెంకటాచలం ఏప్రిల్ 7 ప్రభాతవార్త** ఓ చానల్ రిపోర్టర్‌పై వెంకటాచలం వడ్డిపాళెం చెందిన టిడిపి నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో భాదితుడు వెంకటాచలం పోలీసులకు పిర్యాదు చేశారు. ప్లెక్సీలు విషయంలో ఇరు వర్గాలు మద్య వివాదం జరిగిందిని ఈ వివాదంలో పెంచల్‌రావుపై కక్ష్య కట్టి పదకం ప్రకారం దాడి చేశారు.ఈ ప్రమాదంలో పెంచల్‌రావుకు తీవ్ర గాయలు కావడంతో నెల్లూరు ప్రభుత్వ అసుపత్రిలో చికిత్స పోందుతున్నాడు.దాడికి పాల్పడి యనమల రాజేంద్ర,అశోక్, జగదీష్,బాబు రావు,ముని బాబు,పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరపరచనట్లు పోలీసులు తెలిపారు.

## హత్యాయత్నం కేసు నమోదు చేయటం దారుణం

**వెంకటాచలం ఏప్రిల్ 7 ప్రభాతవార్త** టిడిపి నాయకులుపై అన్యాయంగా అక్రమ కేసులు బనాయిండం దారుణమని మండల టిడిపి అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ ఆరోపించారు.వెంకటాచలంలో వడ్డిపాళెంలో ప్లెక్సీలు వద్ద జరిగిన వివాదం పోలీసలు విచారించకుండా హత్యాయత్నం కేసు నమోదు చేయటం దారుణమన్నారు.న్యాయాన్ని కాపాడి వలసిన పోలీసులు దగ్గర ఉండి అన్యాయాన్ని వత్తాసు పలకతుంటే న్యాయం ఏ విదంగా జరుగుతుందన్నారు.టిడిపి నాయకులుపై దాడికి పాల్పడిన వైసిపి నాయకులుపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పోలీసలు స్టేసన్ వద్ద అందోళన చేప్టతామని హెచ్చరించారు.సర్వేపల్లి రోడ్డు వద్ద నుంచి ర్యాలీగా పోలీసు స్టేషన్‌కు వెళ్లీ వైసిపి నాయకులుపై కేసునమోదు చేయాలని వినతీ రిపోర్లు చేశారు.

## 2024లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం



**ముత్తుకూరు,ఏప్రిల్7,ప్రభాతవార్త** వైసీపీ ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల కన్వీనర్‌మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం బ్రహ్మదేవి సచివాలయంలో గృహసారధులకు స్టిక్కర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చారని అలాగేసర్వేపల్లి నియోజకవర్గాన్ని వ్యవసాయశాఖమంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అభివృద్ధి చేశారని ఆయన అన్నారు.మా నమ్మకం నువ్వే జనగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిచడం జరుగుతుందని నియోజకవర్గంలోని నియోజకవర్గ ప్రజలకు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిజిఎస్ మండల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్,దేవస్ధానం చైర్మన్ కట్టా సుబ్రహ్మణ్యం,కోఆప్షన్ సభ్యులు జమీల్ సర్పంచ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్సపై అవగాహన,శిక్షణా సదస్సు




**ముత్తుకూరు,ఏప్రిల్7,ప్రభాతవార్త** ప్రథమ చికిత్సపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఓఓ సంజయ్ కొత్త పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం ఆదాని కృష్ణపట్నం పోర్టులో లాజిటిక్స్ ఉద్యోగులు కార్మికులుకు ప్రథమ చికిత్సపై అవగాహన సదుస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికులందరూ ప్రథమ చికిత్సపై అవగాహనకలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని తెలిపారు.అలాగే ప్రథమ చికిత్స చేసే సమయంలో తమ వ్యక్తిగత భద్రత పాటిస్తూ ఇతరులకు చికిత్స చేయాలని ఆయన సూచించారు.ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా ప్రథమ చికిత్స చేయాలి వంటి వివరాలను ఆయన వివరించారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని నెల్లూరు ప్రభుత్వ వైద్యకాలేజీ ప్రొఫిసర్ డాక్టర్ బి.కృష్ణమూర్తి లాజిస్టిక్ ఉద్యోగులు కార్మికులకు ఆయన శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్స ఏ విధంగా చేయాలి ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి అనే అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది.ప్రమాదాలు జరిగినప్పుడు హాసి ్పటల్‌కి చేరుకునేలోపు ప్రథమ చికిత్స చేయడంవలన ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు సేఫ్టీ హెడ్ రామకృష్ణ,మనీష్‌దేవ్,ఓంకార్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**వింజమూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** వింజమూరులోని మాశిలామణి వైద్యశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం ఆరోగ్యవంతంగా లేదని, ఆరోగ్యాన్ని ప్రజలు నిర్లక్ష్యం చేస్తున్నా రన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలన్నారు.ప్రస్తుతం యువత సన్మార్గంలో నడిచి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. పొగాకు ఉత్పత్తులకు,మద్యానికి దూరంగా ఉండడం, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడేందుకు యువత ముందడుగు వేయాలన్నారు. ప్రతి రోజు తీరిక లేని పనులతో మనిషి తన ఆరోగ్యాన్ని గురించి పట్టించుకోవడం మానేశాడన్నారు. నిద్రలేమి సమయానుకూలం లేని ఆహారం మనిషి ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తాయన్నారు. మంచి అలవాట్లు ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడతా యన్నారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ నిర్మలాదేవి, డాక్టర్ ప్రశాంత్, ప్రీతిక , ఉపాధ్యాయులు రామకృష్ణ, వెంగయ్య, ఫార్మాసిస్ట్ హెప్సిబా, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## మా భవిష్యత్ నువ్వే జగనన్న



**వింజమూరు, ఏప్రిల్7ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీలో వైఎస్ఆర్‌సిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మానమ్మకం నువ్వేజగన్, మా భవిష్యత్ నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం వైఎస్ఆర్‌సిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు గృహసారధులతో కలసి వైఎస్ఆర్‌సిపి అందజేసిన జగనన్న కిట్లు ప్రచార సామాగ్రితో ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ గతంలో ని ప్రభుత్వ పనితీరు, ప్రస్తుత ప్రభుత్వ పనితీరు, పథకాల అమలు వివరిస్తూ ప్రతి ఇంటికి జగనన్న స్టిక్కర్లను అంటించారు. కాలనీలో ఎదుర్కొంటున్న సమస్యలను కూడా తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న పథకాలవలన ఆనందంగా జీవిస్తున్నామన్నారు. సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మాజీ మండల కన్వీనర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి , బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్, బయపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, యల్లాల రమణారెడ్డి, జెఎసి కన్వీనర్ మందాది బ్రహ్మారెడ్డి, భోజనపు గోపి, గృహసారధి నజీర్‌బాషా, వాణి, పల్లా మధు, వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి గండికొట్టిన సియం జగన్




**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** దళితుల అభ్యున్నతి, ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కాలరాశారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత సామాజిక ఉద్యమ రథసారధులైన జగజ్జీవన్‌రామ్, జ్యోతిరావుఫూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు ఈ మాసంలో వున్నప్పటికీ ఈ మహనీయుల ఆశయాలను జగనన్న దెబ్బతీశారన్నారు. ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లను మూతవేసి దళితులకు అందాల్సిన రాయితీల రుణాలు ఇవ్వకుండా దెబ్బతీశారన్నారు. సంక్షేమ హాస్టళ్ళను నాడు-నేడు కింద వెయ్యి కోట్ల రూపాయలతో బాగు చేస్తానని హామీ ఇచ్చిన సియం ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఉన్న హాస్టళ్ళలో 50 శాతం హాస్టళ్లు ఎత్తివేశారన్నారు. నడుస్తున్న కొద్దిపాటి హాస్టళ్లలో కూడా సబ్బులు, డబ్బులు ఇవ్వకుండా తల్లుల ఖాతాలలో వేయడంతో వాటిని బ్యాంకులు జమ చేసుకుంటున్నాయని తెలిపారు. అన్ని కోణాలలో దళితులు ఈ పాలనలో అణగారిపోతున్నారని దుయ్యబట్టారు. దళిత, గిరిజన బాలికలకు హాస్టళ్ల వసతి లేకపోవడంతో చిన్నతనంలోనే పెళ్ళిళ్లు చేసి తల్లిదండ్రులు పంపించి వేస్తున్నారన్నారు. రాజకీయ నాయకుల బిడ్డలు మాత్రం విదేశాలలో చదువుకుంటున్నారన్నారు. అంతేకాకుండా దళితులకు సంబంధించిన భూములు, ఇంటి స్థలాలపై సియం తన అనుయాయులచే దాడులు చేయించి ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. దళితులందరూ ఆలోచించి ఒకే తాటిపై నిలబడాలని పిలుపునిచ్చారు. బ్రహ్మయ్య, వెంకటేష్, విజయరత్నం, అంకయ్య పాల్గొన్నారు.

## 10వ వార్డులో గడపగడపకు స్టిక్కర్ అంటించిన ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** కావలి పట్టణం 10వ వార్డులో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మొదలు పెట్టారు. ఈ వార్డులో ప్రతి ఇంటికి ఎమ్మెల్యే వైసిపి నేతలతో వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్‌పై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి గోడకు ఆయనే స్వయంగా సియం జగన్ స్టిక్కర్‌ను అంటించారు. ప్రతి సెల్ వెనుక జగన్ స్టిక్కర్ అంటించారు. కరపత్రాలు అందజేసి అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రాభివృద్ధి కోసం జగనన్న అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందజేసి ఆదుకుంటున్నారన్నారు. జగనన్నను ఆశీర్వదించాలన్నారు. ఎమ్మెల్యే నివాసం నుంచి మోటార్‌బైక్‌లపై ర్యాలీగా ప్రజలను ఆకర్షిస్తూ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి 10వ వార్డులో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ వార్డు మాజీ కౌన్సిలర్ కుందుర్తి సునీత, పట్టణ మహిళా అధ్యక్షురాలు పొనుగోటి అనూరాధ, షమా రహీంబేగం,పర్రి మహేశ్వరి, నాగేశ్వరమ్మ, వైసిపి నేతలు కుందుర్తి సోదరులు, కనపర్తి రాజా, వడ్లమూడి వెంకటేశ్వర్లు, శ్యాంసన్,పందిటి కామరాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్దంగా ప్రారంభమైన శ్రీ రాపూరమ్మ తల్లి కొలుపు



**రాపూరు,ఏప్రిల్07ప్రభాతవార్త:** రాపూరు గ్రామ దేవత శ్రీ రాపూరమ్మ తల్లి కోలుపు శుక్రవారం సాంప్రదాయబద్ధంగా ప్రారంబమైనది. ఇందులోబాగంగా ఉదయం 7 గంటలకు అమ్మవారికి అభిషేకం,9 గంటలకు పుట్టమన్ను తీసుకువచ్చి కోలుపుకు అంకురార్పణనిర్వహించారు. సాంయత్రం అమ్మవారు వున్న రాపూరు పెద్ద చెరువు కట్ట కలుజు వద్ద వున్న చెట్టు వద్ద మహిళలుపోంగళ్ళ పెట్టి అమ్మవారిని కోలుపుకు రావలసిందిగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, ఆలయకమిటీ సభ్యులు పాల్గోన్నారు

## నేడు బిట్రగుంటలో ఆగనున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్



**బిట్రగుంట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్ నుండి తిరుపతికి వెళ్లే నూతనంగా ఏర్పాటు చేసిన 13వ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు బిట్రగుంటలో ప్రయాణికులు చూసేందుకు నిలపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారుల నుండి బిట్రగుంట రైల్వే స్టేషన్‌కు సమాచారం అందింది. సికింద్రాబాద్‌లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభం చేయగానే ఈ నెల 8వ తేది సాయంత్రం 6 గంటల 47 నిమిషాలకు ఈ రైలు బిట్రగుంట రైల్వే స్టేషన్‌కు చేరుకోనున్నది. బిట్రగుంటతో పాటు చిట్యాల, నడికుడి, సత్తెనపల్లి, శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికులు చూసేందుకు నిలుపుదల చేస్తూ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

**బిట్రగుంటలో జెండా ఊపి స్వాగతం పలకనున్న రాజ్యసభ సభ్యులు బీద...**

సికింద్రాబాద్ నుండి తిరుపతికి వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు బిట్రగుంటలో ప్రయాణికులు సందర్శించేందుకు రైల్వే అధికారులు తాత్కా లికంగా నిలుపుదల చేస్తుండటంతో ఆ రైలుకు స్వాగతం పలికేందుకు రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మ స్తాన్‌రావు బిట్రగుంట రైల్వే స్టేషన్‌కు 6 గంటల 47 నిమిషాలకు చేరుకుంటారని ఆయన కార్యాలయం నుంచి బిట్రగుంట విలేకర్లకు సమాచారం అందించారు.

**బిట్రగుంటలో వందేభారత్ తాత్కాలికంగా నిలపడం శుభపరిణామం...**

దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు బోగోలు, పరిసర మండలాల ప్రయాణికులు సందర్శించేందుకు బిట్రగుంటలో తాత్కాలికంగా నిలపడం శుభపరిణామమని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎస్.కె.నూరుద్దీన్ పేర్కొన్నారు. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో వాకర్స్ అసోసియేషన్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైల్వే అధికారులను శుక్రవారం కలిసి వందేభారత్ తాత్కాలికంగా నిలుపుతున్నందుకు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ డివిజన్ పరిధిలో తాత్కాలికంగా ఈ రైలుని నిలిపే స్టేషన్‌లలో బిట్రగుంటకు గుర్తింపు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరు తమవంతు బాధ్యతగా తిలకించి స్వాగత కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, బత్తల రవిచంద్ర, అభివృద్ధి కమిటీ సభ్యులు ఎ.కె.భాగ్యరాజ్, జీవన్, ఎస్.కె.ఖాదర్, దాసరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తుకి విశేషస్పందన



**బుచ్చి ఏప్రిల్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని అంబేద్కర్ నగర్‌లో ని 12,13 వార్డులలో కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ,కలికి యానాదిరెడ్డి జగనన్నే మా భవిష్యత్తు-జగనన్నే మానమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాను సారం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయనమాట్లాడుతు జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి గోడపైన జగన్‌మోహన్‌రెడ్డి స్టికర్ అంటించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు ప్రజల్లోకి వెళ్లి సచివాలయ పరిధిలోఉన కుటుంబ సభ్యులతో జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మేలు గురించి వివరించారు. ఈ సందర్బంగా నాయకులు ప్రతి కుటుంబం వారితో అప్యాయతగా మాటా ్లడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## " మానమ్మకం నువ్వే జగన్ "



**బుచ్చి ఏప్రిల్ 7ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని అంబేద్కర్ నగర్‌లోని 4 వవార్డులోని చైర్‌పర్స న్ మోర్ల సుప్రజ, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీచైర్మెన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,, పార్టీ అధ్యక్షులు చేర్లో సతీష్‌రెడ్డి, మోర్ల మురళీ ,వైసిపి దళ్‌నాయకులు పర్రిబాబు మాన మ్మకం నువ్వేజగన్ అనే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా ప్రతిఇంటి గోడపెన జగన్ మోహన్‌రెడ్డి స్టికర్ అంటించారు. సచివాలయ కన్వీనర్లు,గృహ సారధులు ప్రజల్లోకి వెళ్లిసచివాలయ పరిధిలోఉన కుటుంబ సభ్యులతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మేలు గురించి వివరించారు. ఈ సందర్బంగా నాయకులు ప్రతి కుటుంబం వారితో అప్యాయతగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ



**నెల్లూరు సిటీ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా నిలపాలని నెల్లూరు ఎంపీ,రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. 21వ డివిజన్ లోమా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపీ మాట్లా డుతూ రాష్ట్రంలో 7లక్షల మంది గృహసా రథులు,7లక్షల మంది వాలంటీర్లు సేవలందిస్తున్నారన్నారు. కోటి 60లక్షల ఇళ్లకు వెళ్లి సీఎంజగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలపై స్పందనను తెలుసుకుంటారన్నారు. ప్రజా స్పందనను బట్టి లోటుపాట్లు ఏమైనా ఉంటే సవరించుకుంటామన్నారు. అవసరమైతే మరిన్ని పథకాలను అమలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. పలు సంక్షేమ కార్యక్రమాలు మఅలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. వాలంటీర్లు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచిం చారు. నేతలు,కార్యకర్తల కృషితో రానున్న రోజుల్లో ఫలితాలు దక్కుతాయని అశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి, స్ధానిక కార్పొరేటర్ మొయిళ్ల గౌరి, స్వర్ణ వెంకయ్య, కార్పొరేటర్లు ,వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



**కావలి రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులకు అండగా వుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని రైతులు, మహిళలు కోరుకుంటున్నారని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం ఆనెమడుగు వద్ద జరుగుచున్న జగనన్న భూరక్ష పథకంలో భాగంగా రీసర్వే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించి రైతులకు, అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియజేసి అనంతరం మాట్లాడారు. రైతులకు రీసర్వే వల్ల ఎంతో ఉపయోగం వుందన్నారు. ఎంత కష్టమైనా, నష్టమైనా చెప్పినవి చేసి చూపించేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఈ గ్రామ పరిధిలో 1600 మంది రైతులు వున్నారని 267 ఎకరాలకు రీసర్వే జరుగుతుందన్నారు. ఈ రీసర్వే ద్వారా రైతులకు హద్దులు చూపించి ఎవరి పొలం ఏ సర్వే నెంబరులో వుంది, ఎవరి హద్దులోకి ఎవరూ వెళ్ళకుండా ఈ రీసర్వే చేయడం జరుగుతుందన్నారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అయినా కూడా రైతులకు మేలు చేయాలని ఈ సర్వే చేయడం జరుగుతుం దన్నారు. రీసర్వే వల్ల ఒక పాస్ పుస్తకం రూపంలో ఇవ్వడం జరుగుందని తెలిపారు. ఈ పుస్తకంలో మెట్ట, మాగాణి అని వుంటుందని, పొలం ఏ ఆకారంలో వుంటుంది, విస్తీర్ణం ఎంత భూమికి సంబంధించిన అన్ని కూడా చూపడం జరుగుతుందన్నారు. రైతులకు ఎక్కువ భూమి తగాదాలు వుంటాయని ఈ సర్వే ద్వారా భూతగాదాలు కూడా వుండకుండా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ మాధవరెడ్డి, కావలి డివిజన్ సర్వే అధికారి శ్రీనివాసులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిడబ్ల్యూఎస్ పైపులు పగిలి నీరు తాగునీరు రోడ్డుపాలు



**సైదాపురం ఏప్రిల్ 7 ప్రభాతవార్త** త్రాగునీరు పైప్‌లైన్ పగలి రహదారిపై నీరంతా వృదాగా పోయిన సంఘటన సైదాపురంలో చోటు చేసుకుంది. సమగ్ర రక్షిత మంచినీటి పదకం కింద కండలేరు డ్యాం నుండి త్రాగునీరు కోసం సైదాపురం మీదుగా గూడూరు మండలం మెట్టాత్మకూరు స్కీంకు 2014, 2016 సంవత్సరంలో పైప్‌లైన్ వేశారు. అయితే అప్పటి కాంట్రాక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం వలన నాసిరకంగా చేసిన పనులు బయటపడ్డా యి. శుక్రవారం ఆర్‌అండ్‌బి అధికారులు రోడ్డు ఆక్రమణాలకు గురి కాకుండా జెసిబితో రోడ్డుమార్జన్‌లు సరిచేస్తున్న సమయంలో రోడ్డు పక్కన వున్న సిపిడబ్ల్యూఎస్ పైలైను అడుగు లోతులో ఉండడంతో జెసిబి బకెట్ పైప్ లైనుకు తగలడంతో ఒక్కసారిగా పగిలి నీరు పెద్దఎత్తున పైకి చిమ్మి రహదారి మొత్తం వృదాగా పోయింది. దీంతో వెంటనే జెసిబి బకెట్‌తో నీరును పైకి చిమ్మకుండా కట్టడి చేశారు. అధికారులు వెంటనే నీటిపైప్‌లైన్ సరఫరా లేకుండా చర్యలు చేపట్టారు. పైప్‌లైను భూమిలోపల కనీసం 3 నుండి 5 అడుగులలో ఏర్పాటు చేయాలని కాని నిబంధనలు పాటించకుండా అదికారుల నిర్లక్ష్యం వలన చేస్తున్న పనులపై పర్యవేక్షణ లేకపోవడంతో భూమికి పై భాగంలో పైప్ లైను వేయడంతో తరచుగా పైప్‌లైన్లు లీకులు అవుతు త్రాగునీరు వృదాగా రోడ్డుపాలౌంతదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉదయగిరిలో మా నమ్మకం నువ్వే జగనన్న



**ఉదయగిరి ఏప్రిల్ 7 ప్రభాతవార్త** ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాను సారం మానమ్మకం నువ్వే జగన్- మాభవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరిలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీనాయకులు సచివాలయ కన్వీనర్లు గృహసారదులతో కలిసి కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గం పరిశీలకులు మెట్టుకూరు ధనుంజయరెడ్డి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. మెట్టుకూరు దనుంజయరెడ్డి పార్టీ అందజేసిన జగనన్న కిట్లు ప్రచార సామగ్రి ప్రతి గడపకు వెళ్లి ప్రతి కుటుంబంతో సమయం కేటాయించి ప్రభుత్వ పథకాలను పనితీరు వివరిస్తు వారి ఇండ్లకు జగనన్న స్టికర్లు అంటిస్తు వారి ఎదుర్కుంటున్న సమస్యలు కూడా తెలుసుకుంటు జగనన్న పాలనపై వారి అభిప్రాయాలు స్వీకరించారు. గత పాలనకు మన ప్రబుత్వం పాలనకు వ్యత్యాసాన్ని వారికి వివరిస్తు వారితో అప్యాయంగా మాట్లాడారు. ఉదయగిరిలో ఏ కుటుంబం గడపవద్దకు వెళ్లినా ఆకుటుంబసభ్యులు మె ట్టుకూరు ధనుజయరెడ్డికి స్వాగతం పలుకుతు జగనన్న ప్రభుత్వం వల్ల లబ్ది పొందిన సంక్షేమ పదకాలు ప్రభుత్వ పధకాల వలన ఆనందంగా జీవిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో అక్కి బాస్క ర్‌రెడ్డి, శకునాలపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

**వరికుంటపాడు, ఏప్రేల్7, ప్రభాతవార్తః** మండలంలోని జడదేవి గ్రామంలో ఉన్న శ్రీకోదండ రామస్వామి ఆలయంలో శుక్రవారం సీతారా ముల కళ్యాణం అంగరంగ వైభవంగ వేదమం త్రోచ్చంణలు, మేళతాళాల మద్య నిర్వహించారు. ఈకళ్యాణానికి ఉభయదాతలుగ వరికుం టపాడు సొసైటి అధ్యక్షుడు కామేపల్లి వెంక టరత్నం జడదేవిగ్రమ సర్పంచ్ కామేపల్లి ప ద్మజ దంపతుల



ఆద్వర్యంలో నిర్వహించా రు. కంకణాలు ధరించడం, కన్యాదానం, జీలకర బెల్లం, దండల మార్పి డి, మాంగల్యధారణ అనంతరం తలం బ్రాలుపోసి సీతారాముల కళ్యాణాన్ని వేడుకగ నిర్వహించారు. మద్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. రాత్రికి ఉత్స వవిగ్రహాలతో మేళ తాళాలతో గ్రామోత్స వం నిర్వహించారు. ఈకళ్యాణాన్ని వీక్షించడానికి గ్రామపెద్దలు మహిళలు తరలివచ్చారు.

## నేడు జలదంకిలో జగనన్నే మా నమ్మకం

**జలదంకి, ఏప్రేల్7, ప్రభాతవార్తః** మండలంలో శనివారం జగనన్నే మానమ్మకం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండలపార్టీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది జలదంకి పంచాయతీ పరిధిలోని టంకంవారిపాళెం, నెహ్రూనగర్ గిరిజనకాలనిలలో ఈకార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ పార్టీపరిశీలకులు మెట్టుకూరు ధనుంజయరెడ్డి దీనికి హాజరవుతారని కావున వై.సి.పి పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## భక్తి శ్రద్దలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**జలదంకి, ఏప్రేల్7, ప్రభాతవార్తః** జలదంకి మండ లంలో శుక్ర వారం క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే వేడుకలను భక్తి శ్రద్దలనడుమ జరుపుకున్నారు. ఈసందర్బంగ చర్చిలకు వెళ్ళి ప్రార్దనలు చేశారు. ఏసుక్రీస్తు సిలువ వేయబడి మనుషులను పాపంనుంచి విముక్తిచేసిన వైనాన్ని ఫాస్టర్‌లు విశదీకరించారు .పాపభూ యి ష్టమైన నరుడి దుష్ప్రవర్తన త్యాగపూరితం కావాలని ఇదే ఈపవిత్రదినం ముఖ్యవుద్దేశ్యమని భో దించా రు. కావున మనిషి ప్రవర్తన ప్రేమపూరితం కావాలని



ఏసుక్రీస్తు ప్రభువు త్యాగానికి అదే సార్దకత కావాలని పిలుపునిచ్చారు. జలదంకి ప్రధాన చర్చిలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాలలో ఈప్రార్దనలు జరిగాయి.

## మా నమ్మకం నువ్వే జగన్‌ను విజయవంతం చేయాలి



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పాటుపడాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం కావలి నియోజకవర్గ స్థాయిలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి పోస్టర్లను ఆవిష్కరించారు. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 7వ తేది నుంచి 24వ తేది వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు అందాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. మన పథకాల అమలుపై మనమే సర్వే చేసుకోవాలన్నారు. మన సర్వే మనమే చేసుకోవడం వల్ల మనకు నమ్మకం కలుగుతుందన్నారు. రాష్ట్రమంతా ఈ రోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గం, పట్టణంలో ప్రతి ఇంటికి నాయకులు వెళ్లాలన్నారు. పథకాలు అందకపోతే అర్హులకు ఎలా అందజేయాలో అన్న విషయంపై కూడా మనసు పెట్టాలన్నారు. అభిప్రాయసేకరణ కూడా చేయాలన్నారు. రెండు పుస్తకాలు తీసుకెళ్లాలన్నారు. గ్రాస్ రూట్ పార్టీ కార్యకర్తలు ఒక పుస్తకాన్ని ప్రశ్నలు పూర్తి చేసి వారికి ఒక స్లిప్ ఇవ్వాలన్నారు. మరో పుస్తకంలో చంద్రబాబు చేస్తున్న నయవంచన కార్యక్రమాల గురించి వుంటాయన్నారు. ప్రతి ఇంటి గోడపై, ప్రతి సెల్ వెనుక జగనన్న స్టిక్కర్లు అతికించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సందేశాన్ని ఎమ్మెల్యే వినిపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, పట్టణంలోని నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి జోన్ 4 సమావేశానికి హాజరైన అచ్చంనాయుడు



**నెల్లూరు వైద్యం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని శ్రీ వేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో జరుగుతున్న టిడిపి జోన్4 సమావేశానికి విచ్చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెంనాయుడుకి ఘనస్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర యాదవ్, నెల్లూరు, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులు బీసీ జనార్ధన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ తదితరులు ఉన్నారు.

## చెన్నకేశవస్వామి రథోత్సవంలో 'వంటేరు'



**వింజమూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** వింజమూరు యర్రబల్లిపాళెంలో వెలసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం జరిగిన రథో త్స వంలో కావలి మాజీ శాసనస భ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో జడ్పీ టిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, వైసిపి మాజీ కన్వీనర్లు గువ్వల కృష్ణారెడ్డి, మలిరెడ్డివిజయకుమార్‌రెడ్డి, యువజన నాయకుడు గణపం రమేష్‌రెడ్డి, ఇతర నేతలతో సమావేశమై పార్టీ కార్యక్రమాలపై చర్చించారు.

## జగనన్న పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి



**చేజర్ల, ఏప్రిల్7ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాకే రాష్ట్రం అబివృద్ధి పథంలో పయనిస్తుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చేజర్ల మండలం మాముడూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్టానికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేస్తూ పథకాల వలన ప్రయోజనం ఉందా లేదా అన్న విషయమై నేరుగా లబ్ధిదారుల వద్దకే వెళ్ళి వారి అభిప్రాయాలను సేకరించి సుపరిపాలన అందించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్ళి మూడున్నర ఏళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ కుటుంబానికి ఏమేరకు లబ్ధి కలిగిందో వివరాలను తెలియజేసే పుస్తకాన్ని వారికి అందజేశారు. పరిపాలనపై వారి అభిప్రాయాలను వ్యక్తిగతంగా సేకరించారు . జగనన్న పరిపాలన మీకు నచ్చితే మీ ఇంటికి స్టిక్కర్ అంటిస్తామంటూ వారి అభిప్రాయాన్ని సేకరించిన అనంతరం గోడలకు , సెల్‌ఫోన్‌లకు స్టిక్కర్లను అంటించారు. కొంతమంది లబ్ధిదారులు తమకు లబ్ధి చేకూరని విషయాలను కూడా ఆయన దృష్టికి తెచ్చారు. ఆధార్ సమస్య, అమ్మఒడి సమస్యలను ఆయన దృష్టికి తేగా సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించారు. గడపగడపకు వెళ్ళినప్పుడు వారి అభిప్రాయాలను వత్తిడి లేకుండా స్వచ్ఛందంగా సేకరించాలని అప్పుడే ప్రభుత్వంపై ప్రజల్లో ఏమేరకు విశ్వాసం ఉందో నిక్కచ్చిగా వివరాలను తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. జగనన్న ప్రభుత్వం మళ్ళీరావాలని అందుకోసం కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు .జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్ , నాయకుతలతో కలసి ప్రారంభించారు. దేశంలోను, రాష్ట్రంలోను ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయలేని సంక్షేమ పథకాలన్నింటిని జగన్మోహన్‌రెడ్డి చేశాడన్నారు .రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే జగన్మోహన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో 2800మంది గృహసారధులను ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. వీరు స్వచ్ఛందంగా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు . ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మాముడూరుకు వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి ముస్లిం సోదరులు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్‌మాసంలో ఉపావాసాలుంటూ ప్రార్థనలు చేసిన అనంతరం ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేశారు. గ్రామంలోని ముస్లిం పెద్దలతో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం అందరితో కలసి విందు ఆరగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి, జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, వైఎస్‌ఆర్‌సిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి , నెల్లూరుపార్లమెంటరీ అధికార ప్రతినిధి పూనూరు రాంమనోహర్‌రెడ్డి , వైసిపి సీనియర్ నాయకులు మోదేపల్లి పెంచలనాయుడు, వేలూరు తిరుపతినాయుడు, మదమంచి వెంక టరత్నం చౌదరి, రవీంద్రనాయుడు, గోనుగుంట రాంబాబు, తేళ్ళ శేఖర్‌రెడ్డి, పోలంరెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి, గంగి రెడ్డి కృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కె.వెంకటేశ్వర్లునాయుడు, ఉడతా హజరత్తయ్య, గుత్తా శ్రీధర్‌నాయుడు, బొరిగర్ల వెంకటేశ్వర్లు, ఉడతా చినరత్నయ్య, ఎంపిడిఓ విజయలలిత, తహసిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వై.సుబ్బరత్నమ్మ ,సంగం సిఐ రవినాయక్, చేజర్ల ఎస్ఐ మరిడినాయుడు, సచివాలయ సిబ్బంది ,, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.